# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 371 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 1-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్,
రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక -మిగతా 2 లో

### పనిచేసిన వారికి

# పదవులు ఇస్తాం

**రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష**

- పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్






హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. -మిగతా 2 లో



## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష


హైదరాబాద్
మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమిక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని -మిగతా 2 లో



## మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడీ

హైదరాబాద్,
రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. -మిగతా 2 లో



## వరంగల్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనినెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. -మిగతా 2 లో

### సొరంగ ప్రమాదంలో 8 మంది


# సజీవ సమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది

నాగర్‌కర్నూలు,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో -మిగతా 2 లో







## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

-రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరింది
-విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం

హైదరాబాద్,
రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. -మిగతా 2 లో




## సంక్షేమానికే పెద్దపీట

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి
- సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం
- బ్యాంకర్ల ద్వారా స్వయంఉపాధి పథకాలకు రూ. ఆరు వేల కోట్లు
- ఈ నెల 2న వనపర్తిలో ప్రారంభించనున్న సీఎం
- బ్యాంకర్ల త్రైమాసిక సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ కార్పొరేషన్లన్నింటినీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్లతో కలిసి సుమారు రూ. ఆరువేల కోట్ల విలువైన ఉపాధి పథకాలను వచ్చేనెల 2న సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారనీ, -మిగతా 2 లో

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

(మొదటి తరువాయి)

నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్ సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్టుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమానికే పెద్దపీట

(మొదటి తరువాయి)

స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జీడీపీని పెంచుతాయన్నారు. రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్ల పాత్ర కీలకమనీ, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐల అడ్వాన్స్‌మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా, శాంతి భద్రతలతో మంచి వాతావరణాన్ని కల్పించి ప్రపంచాన్ని ఆకర్శిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడమే కాదు, చేసి చూపామని వివరించారు. ఈ ఒక్క రంగానికి రూ.52వేల కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెల్ల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు రూ.22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక రికార్డని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు బ్యాంకర్లకు మేలు జరిగిందనీ, సింగిల్ ఖాతా ద్వారా రూ. 22 వేల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయనీ, సింగిల్ స్ట్రోక్‌తో పెద్ద మొత్తంలో బ్యాంకర్లకు రికవరీ జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే రూ.11,500 కోట్లు, రైతు బీమా కింద రూ.1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ మొత్తం రూ.11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.1,800 కోట్లు, ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ఇందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టామన్నారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరానికి మూసీ నది మణిహారంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. మూసీ నదిని పునర్జీవింపజేసి ఆదాయంతో పాటు, పరిసరాల్లో నివసించే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దాని అభివృద్ధి క్రమంలో నిర్వాసితులయ్యే వారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూతనందించాలన్నారు. మూసీ నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. ఏడాదికి రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఇండిస్టియల్, ఫార్మా, హౌసింగ్ క్లస్టర్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వెల్లువెత్తుతాయన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని చెప్పారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే (ఎంఎస్ఎమ్ఈ) సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుతనందించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనీ, బడ్జెట్‌కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పదేండ్ల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని చెప్పారు. అందుకనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి తెలిపారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో



అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

## మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

(మొదటి తరువాయి)

ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## సొరంగ ప్రమాదంలో 8 మంది సజీవసమాధి

(మొదటి తరువాయి)



కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు . ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిషూ కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# తెలుగు పంచాంగం 1/2025,శనివారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:37
సూర్యాస్తమయం: సాయంత్రం 6:18
తిథి:
శుక్ల పక్ష ద్వితీయా
ప్రారంభం: మార్చి 1 ఉదయం 3:16
ముగింపు: మార్చి 2 ఉదయం 12:26
నక్షత్రం:
పూర్వాభాద్ర
ప్రారంభం: ఫిబ్రవరి 28 మధ్యాహ్నం 1:40
ముగింపు: మార్చి 1 ఉదయం 11:22
ఉత్తరాభాద్ర
ప్రారంభం: మార్చి 1 ఉదయం 11:22
ముగింపు: మార్చి 2 ఉదయం 9:10
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:33 నుండి 2:00 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:05 నుండి 12:51 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:30 నుండి 10:57 వరకు
యమగండం: ఉదయం 6:37 నుండి 8:04 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 6:37 నుండి 7:24 వరకు, మధ్యాహ్నం 2:25 నుండి 3:12 వరకు
వర్జ్యం: రాత్రి 9:56 నుండి 11:23 వరకు

# గుండాల కోనేరులో గల్లంతైన విద్యార్థి ఉమేష్ మృతి







**వెల్దండ, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**


మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని గుండాల గ్రామంలో జరిగిన విషాదకర ఘటన ముగిసింది. వనపర్తి జిల్లా మున్నూరు మండలానికి చెందిన జెపి నగర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఉమేష్ (17) గల్లంతవడం తీవ్ర ఆందోళన కలిగించింది.

ఫిబ్రవరి 26న, మహాశివరాత్రి సందర్భంగా గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం జయప్రకాశ్ నగర్ గురుకుల పాఠశాల విద్యార్థుల బృందం ఆలయాన్ని సందర్శించింది. దర్శనం అనంతరం కొందరు విద్యార్థులు కోనేరులో స్నానం చేయడానికి దిగారు. అయితే, ప్రమాదవశాత్తూ ఉమేష్ నీటిలో గల్లంతయ్యాడు. సహచర విద్యార్థులు మరియు స్థానికులు వెంటనే స్పందించినా, అతడిని కాపాడలేకపోయారు. విద్యార్థి గల్లంతైన విషయం తెలిసిన వెంటనే, పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, మృతదేహం కనిపించకపోవడంతో ఎన్డిఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపారు. మూడు రోజుల పాటు నిరంతరంగా గాలింపు చేపట్టిన ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఈ ఉదయం భారీ క్రేన్ సహాయంతో మృతదేహాన్ని వెలికితీశాయి. ఉమేష్ మృతదేహం బయటపడగానే తండ్రి రాములు మరియు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేసిన గురుకుల పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఉమేష్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, మరియు స్థానిక నాయకులు కలిసి ఉమేష్ కుటుంబానికి ఒక కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మృతుని కుటుంబానికి మూడు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. వెల్దండ ఇన్‌చార్జి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు, అధికారుల నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించబోమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రజలు, విద్యార్థుల భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టళ్లలో పర్యవేక్షణ మెరుగుపరచాలని, విద్యార్థుల ఇష్టానుసారమైన విహార యాత్రలను పాఠశాల యాజమాన్యాలు కఠిన నియంత్రణలు అమలు చేయాలని కోరుతున్నారు. "ప్రభుత్వం విద్యార్థుల భద్రతపై మరింత శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని" స్థానికులు మరియు మృతుడి కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల ఆటో బోల్తా..!

-15 మంది పాఠశాల విద్యార్థులకు గాయాలు
-షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
-విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"



**షాద్ నగర్, ఫిబ్రవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆటో బోల్తాపడడంతో షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సత్య సాయి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు. నందిగామ మండలంలోని వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడా, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన సుమారు 15 మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లడానికి ఆటోను ఆశ్రయించారు. రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో విద్యార్థులతో వస్తున్న ఆటోకు ఎదురుగా ఓ బైక్ లిస్ట్ రాంగ్ రూట్లో ఆకస్మికంగా రావడంతో ఆల్టో బోల్తా పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆటో డ్రైవర్ పిచ్చకుంట్ల పాండు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు మరికొంతమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన విద్యార్థులను ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని అప్పారెడ్డి కూడా గ్రామ మాజీ ఉపసర్పంచ్ సీతారాం తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

# మహబూబ్‌నగర్‌లో ప్లాంటేషన్ డ్రైవ్ గ్రీన్ తెలంగాణ కార్యక్రమం




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహబూబ్‌నగర్‌లోని ప్రకృతి సమ్మేళనం సభలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, తెలంగాణను పచ్చగా మార్చడానికి వృక్షాలను నాటడం ఎంత ముఖ్యమో ఉద్ఘాటించారు. 'తెలంగాణ కోటి వృక్షార్చన' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించడం మన బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిద్దాం, కాలుష్యాన్ని పారదోల్దాం, ప్రకృతి విధ్వంసాన్ని ఆపేద్దాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. మన రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దుకుందాం," అని పేర్కొన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా వృక్షాలను నాటాలని పిలుపునిచ్చిన లక్ష్మీ నివాస్, పర్యావరణ సంరక్షణలో వారికి కీలకమైన పాత్ర ఉన్నదని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ. సంపత్, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ చంద్ర గౌడ్, టిఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ యువతలో పర్యావరణ అవగాహన మరియు చర్యలను ప్రోత్సహించేందుకు తన కమిట్మెంట్‌ను అద్భుతంగా ప్రదర్శించింది.

# ఎల్లికట్ట అంబా భవాని మాత అమ్మవారికి భారీ వెండి కానుక

-మూడు లక్షల విలువగల మూడు కేజీల వెండితో భారీ దార పాత్ర బహుకరణ
-బహుకరించినవారు షాద్ నగర్ పట్టణానికి చెందిన కక్కునూరి లక్ష్మీ వెంకటేశం గుప్తా
-ఎల్లికట్ట అంబా భవాని మాత కమిటీ సభ్యులకు అందజేసిన కక్కునూరి కుటుంబం
-అమ్మవారి కరుణాకటాక్షాలు మా కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను- వెంకటేశం గుప్తా



**షాద్ నగర్, ఫిబ్రవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం ఎలికట్ట శ్రీ అంబా భవానీ మాత దేవాలయానికి మూడు లక్షల విలువచేసే దాదాపు మూడు కిలోల భారీ దార పాత్రను బహుకరించారు షాద్ నగర్ పట్టణానికి చెందిన వ్యాపారి కక్కునూరి లక్ష్మీ వెంకటేశం గుప్త ఈ భారీ ధారపాత్రను ఎలికట్ట అంబ భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు సమక్షంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు మా కుటుంబం పై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం మా కుటుంబం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భవాని మాత ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారు మనసులో ఏ కోరికలు కోరుకున్న తప్పకుండా నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కక్కునూరి శ్రవణ్,సందీప్, శ్వేత, శ్రావణి, హారిక, మను శ్రీ, సంపూర్ణ,మ్యాడం నరేష్, సురేష్, మల్లేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మిలీనియం పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్







**కల్వకుర్తి, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలోని మిలీనియం పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను శంకర్ నాయక్ ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల బాల్యం నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి భవిష్యత్తులో రైతులకు మరియు సమాజానికి ఉపయోగపడే పరిశోధన చేయాలని ఆయన కోరారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన పరికరాలు ప్రమాదాల నివారణ, గాలితో విద్యుత్ తయారు, నీటి స్వచ్ఛత, రైతుల కోతుల బెడద నుండి రక్షణ వంటి వాటికి సంబంధించినవిగా ఉన్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓతో పాటు, పాఠశాల ప్రిన్సిపాల్ రేణు ధర్, కరస్పాండెంట్ కరుణాకర్, పిటి రవికుమార్, అధ్యాపకులు రేణుక, సరిత, రాధిక, జయసుధ, ఆనంద్, సౌజన్య తదితరులు విద్యార్థులను అభినందించారు.

# కడ్తాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు

-పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
-విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ మొక్కలు నాటిన అభిమానులు





**కడ్తాల్, ఫిబ్రవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కడ్తాల్ పట్టణంలోని హైదరాబాద్ - శ్రీశైలం రహదారి పక్కన మిల్క్ చిల్లింగ్ కేంద్రం వద్ద కేక్ ను కడ్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, ఆమనగల్లు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా ల కేక్ ను కట్ చేసి అభిమానులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జి వి జి అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. కడ్తాల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పోతుగళ్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు భోజన ప్లేట్స్ ను అందజేశారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలోని రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ సేవియా నాయక్, నాయకులు వేలి వెంకటయ్య, రమేష్, గోపాల్, చంద్రమౌళి, దోనాదుల కుమార్, మండల యూత్ వింగ్ అధ్యక్షుడు ఇర్షాద్, కడ్తాల్ గ్రామ యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, జీవిజీ అభిమాన సంఘం అధ్యక్షుడు కొప్పు శ్రీకాంత్, సురేష్, హెచ్ ఆర్ మహేష్, శ్రీను, సాయిలు, మహేష్, రవి, యాదయ్య, కొప్పు శ్రీకాంత్, కొప్పు మహేష్, శ్రీను, కంబాలపల్లి అంజి, కంబాలపల్లి వెంకటేష్, శ్రీకాంత్, మహేష్ యాదవ్, లింగరి కిషన్, శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల



**ఎల్బీనగర్,ఫిబ్రవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: ఆర్య వైశ్య సంఘం గాంధీ నగర్ లో రమేశ్ రాము గుప్త ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ కార్యక్రమంలో మహేష్ గుప్త, గౌరయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. మరియు మాత వాకర్స్ క్లబ్ నల్లకుంట ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ" కార్యక్రమం వి. ఎస్టీ. రోడ్, కట్ట మైసమ్మ గుడి ప్రాంగణంలో లింగ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో రామాంత పూర్ పోచమ్మ దేవాలయం విశాల్ ఎదురుగా అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో తెలంగాణ ఆర్య వైశ్య మహా సభ తెలంగాణ రాష్ట్ర అభ్యర్థి మరియు శ్రీశైలం మల్లికార్జున అన్న సత్ర సంఘం అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ గుప్త తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండు గుప్త, బొనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త ఆధ్వర్యంలో ఎల్బి నగర్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో తెలంగాణ ఆర్య సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి శ్యామ్ సుందర్ గుప్త తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూర నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.

# ముమ్మరంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

-పిన్ టూ పిన్ పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి,ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మార్చ్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు శుక్రవారం ఆయన పాలిటెక్నిక్ లో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ దగ్గరుండి పర్యవేక్షించారు లిజన సమీకరణకు సంబంధించి ఆయా మండలాలనాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లకి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు అధికారులతో సమన్వయం చేస్తూ మొదటిసారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలన్నారు ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, ముఖ్యమంత్రి అద్దెకుండి విద్యాభ్యాసన చేసిన పార్వతమ్మ ఇంటి పరిశీలన, క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు, జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి ఎనుముల రేవంత్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ పట్ట నాయకులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు అయనవెంట ఉన్నారు

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సిఐ కృష్ణంరాజు



**యాచారం,ఫిబ్రవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని తాటిపర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సిఐ కృష్ణంరాజు , ఎస్ఐ తేజం రెడ్డి పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన అందించాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని వారు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని చదువు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు పూల మొక్కలను అందజేసిన నేలతల్లి అధ్యక్షులు




**కడ్తాల్, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గచ్చిబౌలిలో జరిగిన 'విజ్ఞాన్ వైభవ్' ప్రదర్శనలో కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, నేలతల్లి అధ్యక్షులు దేపావత్ చంటి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భంలో, కేంద్ర మంత్రి మరియు ముఖ్యమంత్రి ప్రదర్శనను సందర్శించి, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంపై ఆవశ్యకతను చర్చించారు. దేపావత్ చంటి, ప్రజలకు పచ్చదనం మరియు సహజ అందాలను ప్రోత్సహించాలనే సంకల్పంతో పూల మొక్కలను అందజేశారు. విజ్ఞాన్ వైభవ్ ప్రదర్శన వివిధ విభాగాల్లో ఉన్న శాస్త్రీయ మరియు సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఒక మైలురాయిగా నిలిచింది.

# పురుగుల మందు తాగి ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య



**యాచారం,ఫిబ్రవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని గాండ్లగూడకు చెందిన ఆర్టీసీ కండక్టర్ అంజయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం సాయంత్రం పురుగుల మందు తాగడంతో స్థానికులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం చికిత్స నిమిత్తం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇబ్రహీపట్నం డిపో లో కండక్టర్ గా పనిచేస్తున్న అంజయ్య చనిపోవడం కుటుంబ సభ్యులు రోద్దున పడ్డారు. ఆయన అంతక్రియలకు ఆర్టీసీ యాజమాన్యం, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. కండక్టర్ ఉద్యోగం ఆయన భార్యకు ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరినట్టు తెలిసింది.

# ఏఐసీసీ టీ.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో భేటీ అయిన జిల్లెల

-శాలువతో సన్మానించి శ్రీమతి మీనాక్షి నటరాజన్ని స్వాగతం పలికిన చిన్నారెడ్డి



**వనపర్తి,ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ని హైదరాబాద్ లోని దిల్ కుశ అతిథి గృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా భేటీ అయిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. ఈ సందర్భంగా శాలువ కప్పి సన్మానించి శ్రీమతి మీనాక్షి నటరాజన్ని స్వాగతం పలికిన జిల్లెల చిన్నారెడ్డి ఏ.ఐ.సీ.సీ. తరపున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా తొలిసారిగా హైదరాబాద్ విచ్చేసిన మీనాక్షి నటరాజన్ తో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించినట్టు ఆయన తెలిపారు

# సంపాదకీయం

## తెలంగాణలో బీసీ కుల గణన - న్యాయం కోసం తీసిన అడుగా? లేక ఓట్ల కోసం వేసిన వలా?

తెలంగాణ ప్రభుత్వం బీసీ వర్గాల కోసం కుల గణన చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ గణన ద్వారా బీసీల ఖచ్చితమైన జనాభా గణాంకాలను సేకరించి, వారికి మరింత సమగ్ర విధానాలను రూపొందించాలనే ఉద్దేశం ఉన్నట్లు చెబుతున్నారు. కానీ, గత అనుభవాలను పరిశీలిస్తే, ఇది నిజంగా బీసీల అభివృద్ధికి దోహదపడే చర్యగా మారుతుందా? లేక ఓటు బ్యాంకు రాజకీయాలకు మరో ఆయుధంగా మారుతుందా? అనే సందేహాలు వ్యాప్తిలో ఉన్నాయి.

**కుల గణన - సామాజిక న్యాయమా? రాజకీయ కుట్రా?**

భారతదేశంలో బీసీ వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలు. కానీ, రాజకీయ పార్టీల దృష్టిలో వారిని కేవలం ఓటర్లుగా మాత్రమే చూసిన చరిత్ర ఉంది.

భారత రాజకీయాలలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని పరిశీలిస్తే:

1. 1953లో కాకా కలేలకర్ కమిషన్ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ అప్పటి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం దానిని పూర్తిగా తిరస్కరించింది.
2. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ బీసీలకు 27% రిజర్వేషన్లు సిఫార్సు చేసింది. కానీ అప్పటి కాంగ్రెస్ నేతలు దానిని తీవ్రంగా వ్యతిరేకించారు.
3. 2011లో యూపీఏ ప్రభుత్వం సామాజిక-ఆర్థిక కుల గణన చేపట్టినా, ఆ గణన ఫలితాలను బహిరంగపరచలేదు.

ఈ నేపథ్యాన్ని చూస్తే, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన వాస్తవంగా బీసీలకు ప్రయోజనం చేకూర్చేలా ఉంటుందా? లేక ఎన్నికల నాటికి ఓటు రాబట్టే వ్యూహంగా మారుతుందా? అనే సందేహాలు తప్పవు.

**తెలంగాణలో బీసీలకు న్యాయం జరిగిందా?**

-బీసీ జనాభా 52-54% ఉండగా, ప్రభుత్వం దీనిని 46% మాత్రమే ఉందని చూపుతోంది.
ఇది తక్కువ చూపించేందుకు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న పని కాదా?
-50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక బీసీ వ్యక్తిని కూడా ముఖ్యమంత్రిగా చేయని కాంగ్రెస్, ఇప్పుడు బీసీల సంక్షేమంపై చర్చించడం ఎంతవరకు న్యాయం?
2024 ఎన్నికల ముందు "కామారెడ్డి డిక్లరేషన్" ద్వారా బీసీలకు 42% కాంట్రాక్ట్ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఎన్నికల తర్వాత ఆ హామీ అమలులోకి రాలేదు.
-తెలంగాణ మంత్రివర్గంలో బీసీల ప్రాతినిధ్యం కేవలం 16% (ఇద్దరు మాత్రమే), ఇది వారి జనాభాతో తులనిస్తే ఎంతో తక్కువ.

**ముస్లిం రిజర్వేషన్లు -బీసీలకు అన్యాయమా?**

తెలంగాణలో ముస్లిం వర్గాలకు ఇప్పటికే వివిధ రకాల రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయి:

- BC-E కింద 4%
- BC-B కింద 10%
- EWS కింద 10%

మొత్తం 24% వరకు ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి.

ఇది బీసీల హక్కులను బలహీనపరచే విధంగా మారుతుందా? అనే ప్రశ్న తలెత్తుతుంది. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు సరైన న్యాయం చేసేందుకు కృషి చేయాలంటే, మతపరమైన రాజకీయం పక్కన పెట్టి, అసలు సమస్యలపై దృష్టి పెట్టాలి.

బీసీ సంక్షేమానికి అవసరమైన చర్యలు:

1. కుల గణన పారదర్శకంగా నిర్వహించాలి. ప్రామాణికమైన డేటాను ప్రజలకు బహిరంగంగా అందుబాటులో ఉంచాలి.
2. బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక స్థితిని మెరుగుపరిచే విధానాలు రూపొందించాలి.
3. తెలంగాణ మంత్రివర్గంలో బీసీల ప్రాతినిధ్యం పెంచాలి.
4. ప్రత్యేక బీసీ మేనిఫెస్టో రూపొందించి, అందులో స్వతంత్ర బీసీ కార్పొరేషన్, ప్రత్యేక బడ్జెట్, విద్యా రిజర్వేషన్లు, స్టార్టప్ ఫండింగ్ వంటి అంశాలు చేర్చాలి.
5. బీసీ వర్గాలకు హామీలను చట్టబద్ధంగా చేయాలి, వీటిని కేవలం ఎన్నికల హామీలుగా మారనివ్వకూడదు.

**కుల గణన పేరుతో బీసీల మభ్యపెట్టే రాజకీయాలు?**

నిజమైన కుల గణన అనేది సామాజిక న్యాయాన్ని అమలు చేయడానికి ఉపయోగపడాలి, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు కాదు. ప్రభుత్వం కుల గణనను పూర్తి పారదర్శకంగా నిర్వహించి, నిజమైన డేటాను ప్రజలకు అందుబాటులో ఉంచితే మాత్రమే, ఇది బీసీ వర్గాల అభివృద్ధికి దోహదపడుతుంది. లేకపోతే, ఇది కేవలం ఓటు కోసం వేసిన వలగా మిగిలిపోతుంది. బీసీ కుల గణన బీసీల ప్రగతికి ఉపయోగపడాలి, వారిని మభ్యపెట్టే రాజకీయ కుతంత్రానికి కాదు. తెలంగాణ ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలి. అటువంటప్పుడు మాత్రమే బీసీ వర్గాలకు నిజమైన ప్రయోజనం కలుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త


# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## -సిపిఐ



**వనపర్తి,ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూర్ బాబా కాలనీలో టీఎన్జీవో భవనం పక్కన బంగారు శ్రీనివాసులు అనే వ్యక్తి 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులను నిర్మిస్తున్నారన్నారు. షాపుల నిర్మాణాన్ని ఆపాలని, ఆక్రమించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కు సిపిఐ నేతలు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదన్నారు. షాపుల నిర్మాణం చేస్తూనే ఉన్నారన్నారు. ఆక్రమణ నుంచి రోడ్డును విడిపించాలని, షాపుల నిర్మాణం ఆపాలని రెండు రోజులుగా ఆత్మకూర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తున్న అధికారుల నుంచి స్పందన లేదన్నారు. బాధ్యులైన మున్సిపల్ కమిషనర్, టిపిఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆక్రమించిన వ్యక్తి పై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి లో క్రీడా ప్రాంగణం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసి, స్థలంలోని చెట్లను నరికి వేశారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసిన ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన పాలకులు ఆక్రమణదారులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రైవేటు వెంచర్లలో 10 శాతం భూమిని గుడి బడి ఆఫీసు తదితర వాటికోసం ఖాళీగా ఉంచుతారని,అలాంటి భూములను కూడా జిల్లాలో పలుచోట్ల కబ్జా చేశారని చర్యలు లేవన్నారు. జిల్లావ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించాలని, వారి చెరనుంచి నుంచి ఆ భూములను విడిపించాలని, ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చిన్న కుర్మయ్య, పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి





**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెబ్బేరు సమీపంలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌లోని ఎల్ బి నగర్‌కు చెందిన వారు ట్రావెల్ బస్సులో తిరుపతిలో జరుగు పెళ్లి వేడుకకు బయలుదేరారు. కర్నూల్ నుండి హైదరాబాద్ వైపు వస్తున్న హెరిటీగా మరియు టాటా హెక్సా కార్లు అతివేగంతో సైడ్ డివైడర్‌ను ఢీకొని, ఎదురుగా వస్తున్న పెళ్లి ట్రావెల్ బస్సును ఢీకొన్నాయి. ఈ ఘటనలో ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న 45 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలపాలయ్యారు. రెండు కార్లలో ప్రయాణిస్తున్న ముష్టి విష్ణు (30) అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా వారి పరిస్థితి విషమంగా ఉండటంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలంలో 108, పోలీస్ మరియు హైవే సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై దాదాపుగా అరగంటకు పైగా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది, వాహనాలు నిలిచిపోయాయి.

# నేడు పోలేపల్లి ఫీడర్ మరమ్మత్తు పనులు, విద్యుత్ కు అంతరాయం

**ఆమనగల్, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పోలేపల్లి 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు మరియు లైన్ మరమ్మత్తు పనులు జరుపనున్నందున రేపు, మార్చి 1న, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలేపల్లి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ మేరకు ఆమనగల్ ఏడీఈ ప్రకటన విడుదల చేశారు. "పోలేపల్లి, చెన్నంపల్లి, సింగంపల్లి, చంద్రయనపల్లి గ్రామాలకు ఈ సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించవలసిందిగా కోరుతున్నాం. వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించగలరు," అని ఆయన తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**యాచారం,ఫిబ్రవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ అన్నారు . యాచారం మండలం మేడిపల్లి నక్కర్త ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు. హెచ్ఎం ఉదయశ్రీ సైన్సు ప్రదర్శనలను తిలకించి విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన ప్రయోగాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశంలో జాతీయ సైన్స్ వేడు కలు జరుపుకుంటారన్నారు.... విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు... పరిశోధన ఫలాలు సామన్యులకు చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు , పి.ఆర్.జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రోద్దుటూరి రవీందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తీవ్రంగా పడుతున్నాయి. వాతావరణ శాఖ అధికారి ప్రకారం, రానున్న మరో ఐదు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. ఆయన ప్రజల ఆరోగ్యం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు, ఉదయం 11 గంటల తర్వాత బయటికి వెళ్ళకుండా ఉండడం మేలు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గుండె జబ్బులు, ఆస్తమా మరియు మానసిక వ్యాధిగ్రస్తులు ఈ కాలంలో మరింత జాగ్రత్త వహించాలి. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ సమయాన్ని బయట ఉండకుండా గడపాలని, అవసరమైన పనులు ఉండితే ఉదయం 11 గంటల లోపు లేదా సాయంత్రం 4 గంటల తర్వాత చూసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తగినంత నీరు తాగడం మరియు శీతల ప్రదేశాల్లో ఉండడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండల కారణంగా అలసట, తలనొప్పి, మలజ్వరం లేదా మానసిక ఒత్తిడి వంటి లక్షణాలు వస్తే వెంటనే వైద్యసలహాలు పొందడం అవసరం. ఈ సూచనలు పాటించడం ద్వారా ప్రజలు ఎండల తీవ్రత నుండి రక్షించుకోవచ్చు మరియు ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, ఫిబ్రవరి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఈదులపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఈదులపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం శివపార్వతుల కళ్యాణం జరపడం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# అమావాస్య.... అన్నదానం



**ఎల్బీనగర్,ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానవులుగా మనకు ఎవరు ఏమి ఇచ్చినా సరే మళ్లీ కావాలంటం .... కాని కడుపునిండా అన్నం పెడితే మాత్రం ఏమి కావాలని నిరూపిస్తున్నారు. హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు. అమావాస్యను పురస్కరించుకుని హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నీలా మదుసూదన్ గుప్త ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం అంటే ఏదో ఒక రకం కాకుండా అన్నం , పప్పు కూర, పులిహోర , స్వీట్ రైస్, సాంబార్ చట్నీ తో అన్నం పెడుతుంటారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిజ్జల వేణు గుప్త , కోశాధికారి బండారు సుధాకర్ గుప్త, మరియు ఆలంపల్లి నారాయణ గుప్త , ఆలంపల్లి పల్లవి గణేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వెల్దండ, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా, వెల్దండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తెలుగు, హిందీ పుస్తకాల సమీక్షను జరిపారు. అదేవిధంగా గణిత శాస్త్రం, తెలుగు, హిందీ విషయాలలో కూడా సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు ఎంఆర్సి స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయ మిత్రులు సైతం, విద్యార్థుల ప్రదర్శనల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడాన్ని ప్రధాన లక్ష్యంగా ఉంచారు. బాల్యం నుండే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవడం, భవిష్యత్తులో రైతులకు మరియు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా, జడ్పీహెచ్ఎస్ హెచ్ ఎం బి సుగుణ, ఉపాధ్యాయులు మురళీమోహన్ రావు, రాజేందర్ రెడ్డి, భారతి, లావణ్య, రామేశ్వరమ్మ, అనిత, విజయ లక్ష్మి, సుహాసిని తదితరులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు

# ఊరుకొండలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులపై సామాజిక తనిఖీ



**ఊరుకొండ, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఊరుకొండ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ఎంజిఎన్ఆర్ఈజిఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) పనులపై 2023-2024 సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి, ఏపీడీ చంద్రశేఖర్, జంగయ్య ఓంబుడ్స్‌మెన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. సామాజిక తనిఖీ వివరాలను ప్రజా వేదిక కార్యక్రమంలో వివరించారు. అడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి మాట్లాడుతూ, సామాజిక తనిఖీ ప్రశాంతంగా నిర్వహించబడిందని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఈజిఎస్ పనులు చేపట్టాలని, ఎక్కువ మంది కూలీలు పనికి రావడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రస్తుతం ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊరకొండ ఎంపీడీవో పాల్గొనడం జరిగింది.

# ఈషా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట

## కాలుష్య నియంత్రణ బోర్డు ఆదేశాలు పాటిస్తుందని వెల్లడి

**న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఈశా ఫౌండేషన్‌కు సుప్రీంలో ఊరట దక్కింది. కోయంబత్తూరు వెల్లియన్‌గిరి కొండలో నిర్మించిన ఈశా ఫౌండేషన యోగా, ధ్యాన కేంద్రంపై నిర్బంధ చర్య ఏదీ ఉండరాదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్; ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన పర్యావరణ నిబంధనలు, ఆదేశాలు అన్నిటినీ యోగ, ధ్యాన కేంద్రం పాటిస్తుందని బెంచ్ తెలియజేసింది.వెల్లియన్‌గిరి కొండ దిగువన సరైన పర్యావరణ అనుమతి లేకుండా భవనాల నిర్మాణంపై జగ్గీ వాసుదేవ్ సారథ్యంలోని ఈశా ఫౌండేషన్‌కు తమిళనాడు కాలుష్య నివారణ బోర్డు (టిఎన్‌పిసిబి) జారీ చేసింది. ఈ నోటీసులను రద్దు చేసిన మద్రాసు హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం కోర్టు శుక్రవారం నిరాకరించింది. యోగ, ధ్యాన కేంద్రాన్ని విస్తరించే పక్షంలో సముచిత ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోనున్నట్లు బెంచ్ తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వు అక్రమ నిర్మాణం క్రమబద్ధీకరణకు ఆనవాయితీని సృష్టించబోదని, కేసు విలక్షణ వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా ఈ ఉత్తర్వు జారీ చేయడమైందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కోయంబత్తూరులో ఈశా ఫౌండేషన్ ఏర్పాటు చేసినవి విద్య కేటగరీ కిందకు వస్తాయని పేర్కొంటూ హైకోర్టు 2022 డిసెంబర్ 14న టిఎన్‌పిసిబి నోటీసును కొట్టివేసింది. 2021 నవంబర్ 19న బోర్డు జారీ చేసిన నోటీసును హైకోర్టు కొట్టివేసి, ఈశా ఫౌండేషన్ పిటిషన్‌ను అనుమతించింది. ముందస్తు పర్యావరణ అనుమతి లేకుండా వెల్లియన్‌గిరి కొండ దిగువన భవనాల నిర్మాణంపై బోర్డు సంజాయిషీ నోటీస్ జారీ చేసింది.

# సైబర్ మోసాలు పట్ల ప్రజలకు అవగాహన



**యాచారం,ఫిబ్రవరి 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో తాడిపర్తి గ్రామంలో సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు నియంత్రణ , సైబర్ నేరాల పట్ల కల్పించిన అవగాహనలో ఏసిపి రాజు పాల్గొన్నారు. ప్రజలు మోసం చేసి మభ్యపెట్టి సైబర్ నేరాలు రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగంతో యువత పెడదారి పడుతున్నారని వాటి నియంత్రణకై సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ సిబ్బంది తాటిపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

**ఆమనగల్, ఫిబ్రవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేడు ఉదయం 10:30 గంటలకు ఆమనగల్ మండలంలోని రైతు వేధికలో "వ్యవసాయం మరియు గ్రామీణ శ్రేయస్సు పై బడ్జెట్ ప్రాముఖ్యత" పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించబడనుంది. ఆమనగల్ మండలం వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మరియు రైతులు పాల్గొననున్నారు. రైతులు తమ పంటలను మెరుగుపరచడం మరియు గ్రామీణ శ్రేయస్సు సాధించడానికి బడ్జెట్ ప్రాముఖ్యత అంశాలను చర్చించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాను," అని పేర్కొన్నారు.

# 20 మంది ఉద్యోగుల్ని తొలగించిన మెటా సంస్థ..



**శాన్ ఫ్రాన్సిస్కో: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంస్థ సమాచారాన్ని లీక్ చేసిన 20 మంది ఉద్యోగుల్ని మెటా ( Meta కంపెనీ తొలగించింది. ఆ ఉద్యోగులు రహస్య సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాళ్లు ఏ ఉద్దేశంతో సమాచారం లీక్ చేసినా.. తమ విధానాలకు విరుద్ధమని మెటా సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఇటీవల కంపెనీలో ఓ దర్యాప్తు చేపట్టామని, దాంట్లో 20 మంది ఉద్యోగులు దోషులుగా తేలారని, వాళ్లు కంపెనీ రహస్య సమాచారాన్ని బయటకు చేరవేస్తున్నట్లు తెలిసిందని ఆ ప్రతినిధి చెప్పారు. త్వరలో మరికొంత మంది కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు.సంస్థ సమాచారాన్ని లీక్ చేసే అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటామని, లీక్‌లు జరుగుతున్నట్లు గుర్తించినప్పుడల్లా ఇలాంటి చర్యలు ఉంటాయని అన్నారు. ఇటీవల ఉద్యోగులతో జుకర్‌బర్గ్ నిర్వహించిన వరుస మీటింగ్‌ల తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలోని ట్రంప్ సర్కారుకు అనుకూలంగా మెటా కంపెనీ తన ప్రణాళికల్ని రచిస్తున్నది.

# ఈయూ కమిషన్ చీఫ్‌తో మోడీ భేటీ

## -ఎఫ్‌టీఏపై చర్చలు

**న్యూఢిల్లీ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యూరోపియన్ యూని యన్ (ఈయూ) కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో ప్రధాని మోడీ సమావేశా మయ్యారు. ఈ సమా వేశంలో పెండిం గ్‌లో ఉన్న ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) ను ఈ ఏడాది చివరి నాటికి ముగించే దిశగా చర్చలు జరి పామని మోడీ తెలిపారు. అలాగే నూతన వ్యూహాత్మక భద్రత, రక్షణ భాగ స్వామ్య ఒప్పందంపై కూడా చర్చించినట్లు చెప్పారు. భారత్-ఈయూల మధ్య సంబంధం సహజమైనది, సేంద్రీయ మైనదని మోడీ ఈ సందర్భంగా అభి వర్ణించారు. ప్రజాస్వామ్య విలువులు, ఉమ్మడి నమ్మకంపై ఈ బంధం ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఉర్సులా వాన్ డెర్ లేయన్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు, సాంకేతిక సహకారం, భద్రత, రక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకున్న భౌగోళిక, రాజకీయ సందర్భం నేపథ్యంలో భారత్‌తో నిర్ణయాత్మక చర్యను కోరుకుంటున్నట్టు చెప్పారు.